జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

గురువారం | 22 | జనవరి | 2026 ◆ పేజీలు : 5



# చీఫ్ మినిస్టర్ కప్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జనవరి 21 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి, కాకర్లపల్లి,బుగ్గపాడు, రేగళ్లపాడు, కిష్టారం, చెరుకుపల్లి,గ్రామాలలో చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా పోటీలను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ బుధవారం ప్రారంభించారు. అనంతరం టాస్ వేసి కాసేపు క్రీడాకారులతో పరిచయం చేసుకొని, వాలీబాల్ ఆడినారు. ఈ సందర్భంగా

మిగతా 2 లో...






# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని
- మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవాలని అన్నారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద చురుగ్గా ఉండే భద్రత సిబ్బంది నియమించాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు.ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర

మిగతా 2 లో...



# రోడ్డు భద్రతకు పకడ్బందీ చర్యలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విద్యాసంస్థలు పిల్లల భద్రతకు అన్ని భద్రతా ప్రమాణాలు పాటించాలి
- సాంకేతిక లోపాలు ఉన్న ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేని బస్సులను అనుమతించవద్దు
- రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రవాణాశాఖ అధికారులు చేపడుతున్న చర్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని, విద్యాసంస్థలు రవాణా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా చేపడుతున్న చర్యలపై రవాణా శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.జిల్లాలో రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా,జాతీయ రోడ్డు భద్రతా మాసం–2026లో భాగంగా,రవాణా శాఖ హన్మకొండ డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ జి. సురేష్ రెడ్డి, రవాణాశాఖ

మిగతా 2 లో...

## జిల్లా లోని అన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకోవాలి

- - నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మన జిల్లాలోని మున్సిపాలిటీ ఎన్నికల కొరకు తెలంగాణ రాష్ట్ర అటవీ,దేవాదాయశాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ ని ఖమ్మం పార్లమెంటరీ ఇంచార్జిగా పార్టీ అధిష్టానం నియమించారని,అదే విధంగా బుధవారం జరిగిన టి పి సి సి జూమ్ మీటింగ్ లో టి పి సి సి అద్యక్షులు మహేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల కొరకు ఇంచార్జి లను నియమించామని అట్టి కమిటీలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కన్వీనర్ గా ఉంటారని తెలిపారని,జిల్లా లోని మున్సిపల్ పరిధిలోని నాయకులు,కార్యకర్తలు,అభిమానులు నియజకవర్గ శాసనసభ సభ్యుల సహకారంతో సూచన మేరకు సమావేశమై తద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా అందరు కలిసి కట్టుగా ఉండి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో విజయకేతనం ఎగురవేయాలని కోరారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- భద్రతా నియమాల పాటిస్తూ డ్రైవర్లు డ్రైవింగ్ చేయాలి ఏ ఎన్ వి ఐ రాజశేఖర్ రెడ్డి



**సత్తుపల్లి జనవరి21(ప్రజా జ్యోతి)** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత,రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రతి ఒక్కరు విధిగా డ్రైవింగ్ చేయాలని సత్తుపల్లి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సత్తుపల్లి డిపో గ్యారేజీలో డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ అధ్యక్షతన

మిగతా 2 లో...

## సంక్షేమం, సంస్కరణ, సమైక్యత మన ధ్యేయం

- ఖమ్మం బార్ అసోసియేషన్ న్యాయవాది దిలీప్ తాళ్లూరి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం బార్ అసోసియేషన్ న్యాయవాది దిలీప్ తాళ్లూరి ఆర్మూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో స మావేశ మై, న్యాయ వాదుల సంక్షేమం, 41ఎ సిఆర్ పిసి, 35(3) బి.ఎన్.ఎస్.ఎస్ వరణలు, అలాగే పార్లమెంట్, తెలంగాణ అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లిన

మిగతా 2 లో...



# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)

డ్రోన్ వినియోగించాలని సూచించారు.ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలక్టోరోల్ కు సంబంధించిన అన్ని ఫిర్యాదుల పరిష్కారం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు,డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,★ జిల్లాలో ఖమ్మం కార్పొరేషన్ మినహా 5 మునిసిపాలిటీలు ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి లలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు టి– పోల్ లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి 5 మునిసిపాలిటీల పరిధిలో 241 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, 55 మంది ఆర్ఓ లు, 55 మంది ఏఆర్ఓ లు, 291 మంది పీవో లు, 948 ఓపిఓ లను సిద్ధం చేశామన్నారు . 26 మంది జోనల్ అధికారులు, 10 ఎఫ్ఎస్టి, 10 ఎస్ఎస్టి టీములు ఏర్పాటుచేశామన్నారు. 580 బ్యాలెట్ బాక్స్ లు సిద్ధం చేసినట్లు, 25 సెన్సిటివ్, 32 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు చేసి, అన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రతి పోలి కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, బయట సీసీ కెమెరా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.5 పట్టణాలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గుర్తించామని అన్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ గుర్తింపు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులకు మునిసిపల్ ఎన్నికల సంసిద్ధతపై దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా క్రీడలు, యువజన అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్ కుమార్, నర్సింహ, రామచందర్ రావు,గురులింగం,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ మినిస్టర్ కప్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి



(మొదటి పేజీ తరువాయి...)

ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పల్లెల నుంచి ప్రపంచ విజేతలుగా నిలవడానికి తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలను ఇటువంటి మంచి క్రీడాకారము ప్రవేశపెడుతున్నందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి అవకాశం క్రీడాకారులకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, గ్రామ యువతకు,చక్కని అవకాశం అని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని విజేతగా మంచి క్రీడాకారులుగా ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు క్రీడాకారులు కార్యకర్తలు ఉన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి...)

జరిగిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమం సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రతా నియమాలు పాటిస్తూ డ్రైవింగ్ చేసినట్లయితే ప్రమాదాలను నివారించవచ్చునని ఆయన అన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరు బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదు అని అన్నారు. ప్రమాదాల నివారణలో డ్రైవర్ పాత్ర చాలా విలువైనది అని ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చ సమయంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ డ్రైవింగ్ చేయాలని ఆయన డ్రైవర్లకు సూచించారు. సూచిక్షితులైన డ్రైవర్లు ఆర్టీసీలో ఉండటం వలన ప్రమాదాలు తక్కువగా జరుగుతున్నాయని ఆయనే సందర్భంగా డ్రైవర్లను కొనియాడారు. ప్రభుత్వ వైద్యాధికారిని కారం పూజ మాట్లాడుతూ డ్రైవర్లు అప్రమత్తతో డ్రైవింగ్ చేయడంతో పాటు ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె సందర్భంగా డ్రైవర్లకు సూచించారు. జాతీయ రోడ్డుభద్రత మాత్సవాలలో భాగంగా సత్తుపల్లి డిపోలో ఉత్తమ ప్రమాద రహిత సర్వీసు కలిగిన డ్రైవర్లు అయిన . గఫార్, చారి, జి శంకర్ లను ప్రశంసా పత్రాలతో పాటు, నగదు బహుమతి ఇచ్చి దుశ్యాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మెకానిక్ లు అయిన సిహెచ్ కే చారి, ఏ మహేంద్ర లను కూడా ఈ సందర్భంగా దుశ్యాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్ అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సిలివేరి.సాహితీ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ప్రభుత్వ వైద్య అధికారిని కారెం.పూజ , డిపో ఉద్యోగులు , ఏడీసీలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, సంస్కరణ, సమైక్యత మన ధ్యేయం



(మొదటి పేజీ తరువాయి...)

ప్రతిపాదనలు వివరించారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ డ్రాఫ్ట్ లో సలహాలు సూచనలు.అలాగే వెల్ఫేర్ ఫండ్, హెల్త్ ఇన్సూరెన్స్,ప్రొటెక్షన్ యాక్ట్ వంటి న్యాయవాదుల హక్కుల అంశాలపై తన నిరంతర కృషిని వివరించారు.సభలో పాల్గొన్న న్యాయవాదులు, ఆయన సేవలను ప్రశంసించారు.దిలీప్ తాళ్లూరి రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల లో న్యాయవాదుల హక్కుల కోసం తన పోరాటాన్ని కొనసాగిస్తానని తెలిపారు.

## రోడ్డు భద్రతకు పకడ్బందీ చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

కమిషనరేట్ డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ అఫ్రిన్ సిద్ధిఖీ లు కలెక్టర్ కు రోడ్డు భద్రతా కార్యక్రమాలపై వివరాలు కలెక్టర్ కు సమర్పించారు.ఇటీవల పెనుబల్లిలో జరిగిన పాఠశాల బస్సు ప్రమాదం నేపథ్యంలో, జిల్లాలోని అన్ని విద్యాసంస్థల బస్సులు తప్పనిసరిగా రీ–ఇన్ స్పెక్షన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మొత్తం 764 విద్యాసంస్థల బస్సుల రీ–ఇన్ స్పెక్షన్ చేపట్టామని, సత్తుపల్లి యూనిట్ కార్యాలయం పరిధిలో 153 బస్సులకు గాను 146 బస్సుల రీ–ఇన్ స్పెక్షన్ పూర్తి చేశామని, వైరా యూనిట్ కార్యాలయం పరిధిలో 135 బస్సుల్లో 133 బస్సుల తనిఖీలు పూర్తి కాగా, ఒక బస్సు మరమ్మతుల కారణంగా పెండింగ్ లో ఉందని తెలిపారు. ఖమ్మం పరిధిలో 484 బస్సుల్లో 320 బస్సుల రీ–ఇన్ స్పెక్షన్ పూర్తయినట్లు, మిగిలిన 120 బస్సుల పరిశీలనను త్వరలో పూర్తిచేయనున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. కొన్ని బస్సులకు ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకపోవడం, ఇంజిన్ సమస్యలు, వాహన వినియోగంలో లేనివిగా గుర్తించడంతో సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పిల్లల ప్రాణ భద్రత అత్యంత ముఖ్యమైనది, విద్యాసంస్థల బస్సులు రోడ్డు భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రవాణా శాఖ ప్రత్యేక ఎన్ ఫోర్స్ మెంట్ డ్రైవ్ లను కొనసాగిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఇటీవల జరిగిన పాఠశాల బస్సు ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకుని, ఖమ్మం జిల్లాలోని అన్ని విద్యాసంస్థల బస్సులపై ప్రత్యేక రీ–ఇన్ స్పెక్షన్ చేపట్టామని అన్నారు. లోపాలు గుర్తించిన వాహన యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసి, లోపాలు సరిచేసే వరకు బస్సులను అనుమతించమని తెలిపారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని,విద్యాసంస్థల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత విషయంలో జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, ప్రత్యేక ఎన్ ఫోర్స్ మెంట్ డ్రైవ్ లను కొనసాగిస్తుందని తెలిపారు.భవిష్యత్తులో కూడా ఆకస్మిక తనిఖీలు చేపట్టి, నిబంధనల ఉల్లంఘనలకు కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి జగదీష్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్,అధికారులు, తదితరులు వున్నారు.

## సెల్ఫ్ యాక్సిడెంట్ లో యువకుడు మృతి

**సత్తుపల్లి జనవరి21(ప్రజా జ్యోతి)** సెల్ఫ్ యాక్సిడెంట్ లో ఓ యువకుడు మృతి చెంది, ఇంకొకరికి గాయాలు అయిన సంఘటన పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డు వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ద్విచక్ర వాహనంపై ఎస్కే జమీల్, యూసఫ్ కాకర్లపల్లి వైపు నుండి సత్తుపల్లి వైపు వస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి డ్రైనేజీలో పడిపోయినారు. స్థానికులు 108 సమాచారం అందించడంతో, హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఇద్దరిని అంబులెన్స్ లో ఎక్కించుకొని వైద్యం అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినారు. అప్పటికే జమీల్ (24) మృతిచెందినాడు. యూసఫ్ కు గాయాలు కావడంతో హాస్పటల్ లో వైద్యం అందిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## టాలెంట్ స్కూల్ విద్యార్థులకు బహుమతులు



**సత్తుపల్లి జనవరి21(ప్రజా జ్యోతి)** పట్టణంలోని సిద్ధారం రోడ్డు లో గల టాలెంట్ స్కూల్లో స్వామి వివేకానంద జీవిత చరిత్ర, శారదా మాత జీవిత చరిత్ర, శ్రీ రామ కృష్ణ పరవంశ జీవితాలకు సంబంధించిన మూర్తి త్రయం అనే పుస్తకం మీద నిర్వహించిన ప్రతిభ పాఠవ పరీక్షలో టాలెంట్ స్కూల్ విద్యార్థులు 32 మంది బహుమతులు అందుకోవడం జరిగింది. ఇందులో ఆరుగురు విద్యార్థులు కావ్య, మౌనిష, లాస్య శ్రీ, ఆస్పియా, సానియా, అరీఫా లు డివిజన్ లెవల్ కి ఎంపికయ్యారు. విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను టాలెంట్ స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ విద్యతోపాటు అనేక విషయాలలో విద్యార్థులకు విద్యార్థులకు అవగాహన ఉండాలని, ఇలాంటి టాలెంట్ టెస్ట్లను నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

## బోటితండా సర్పంచ్ కన్నుమూత



**కారేపల్లి,జనవరి 21, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని బోటితండా గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య తుల సిరాం(45) అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున కన్నుమూశారు.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో తుల సీరామ్ బోటితండా సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచుగా ప్రమాణస్వీకారం చేసిన మరుసటి రోజే తులసీరామ్ అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు ఖమ్మం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. కొద్దిరోజుల పాటు అక్కడే చికిత్స పొందిన తులసిరాం ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించడంతో వైద్యుల సలహాతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు, చికిత్స పొందుతూ అక్కడ మృతి చెందారు.మృతి చెందిన సర్పంచ్ తులసీరామ్ కు భార్య,కుమారుడు,కుమార్తె ఉన్నారు.సర్పంచ్ తులసీరామ్ మృతి పట్ల మండలంలోని తోటీ సర్పంచులు, గ్రామపంచాయతీ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# రుచుల రారాజు 'కార్తికేయ రెస్టారెంట్ అండ్ కేఫ్'

- దిన దిన అభివృద్ధి చెందుతూ
- ప్రజలను మన్నుల పొందుతున్న కార్తికేయ రెస్టారెంట్ అండ్ కేఫ్
- నూతన కౌంటర్ ప్రారంభం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నూతన బస్టాండ్ దగ్గరలో ప్రజల మన్ననలతో విజయపథంలో కార్తికేయ రెస్టారెంట్ అ చ్చమైన తెలుగు రుచులకు,నాణ్యమైన భోజనానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్న కార్తికేయ రెస్టారెంట్ అండ్ కేఫ్ అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందింది. కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా,ఇంటి భోజనాన్ని తలపించేలా అందిస్తున్న రుచులు ఈ హోటల్‌ను దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చేస్తున్నాయి. మరొక మైలురాయి నూతన కౌంటర్ ప్రారంభం కార్తికేయ గ్రూప్ ఆధ్వర్యంలో ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్న సెల్ పాయింట్, రెస్టారెంట్ వరుస విజయాలను అందుకుంటున్నాయి. ఈ క్రమంలో, కస్టమర్ల తాకిడి మరియు వారి అభ్యర్థన మేరకు కార్తికేయ యాజమాన్యం మరొక నూతన కౌంటర్‌ను ఘనంగా ప్రారంభించింది. దీని ద్వారా మరిన్ని వైవిధ్యభరితమైన వంటకాలను, వేగవంతమైన సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. యాజమాన్యం స్పందన ఈ సందర్భంగా బొజ్జ వినోద్ కుమార్ మాట్లాడుతూ, తమ సంస్థపై ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ కార్తికేయ రెస్టారెంట్ అండ్ కేఫ్‌ను ఇంతగా ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు.కస్టమర్ల నమ్మకమే మా విజయ రహస్యం. తెలుగు వారి ప్రాచుర్యం పొందిన రుచులను, పరిశుభ్రమైన వాతావరణంలో అందించడమే మా లక్ష్యం. ఈ నూతన కౌంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా మా శ్రేయోభిలాషులకు, కస్టమర్లకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను," అని పేర్కొన్నారు.ప్రత్యేకతలు నమ్మకమైన నాణ్యత, సరసమైన ధరలు ప్రతి వంటకంలోనూ అచ్చమైన తెలుగుదనం.నగరంలోనే అత్యుత్తమ సర్వీస్ అందించే కార్తికేయ రెస్టారెంట్ .అండ్ కేఫ్అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న కార్తికేయ సంస్థ భవిష్యత్తులో మరిన్ని శాఖలను విస్తరించి, ప్రజలకు మంచి ఆహారం అందించాలని ప్రజలు దీవెనలు నాపై ఉండాలని కోరుకుంటున్నా రెస్టారెంట్ కె అధినేత వినోద్ కుమార్ అన్నారు.

# మృతులకు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్.



**కారేపల్లి, జనవరి 21, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలో బుధవారం మరణించిన పలువురి మృతదేహాల వద్ద వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ఘన నివాళులర్పించారు. సింగరేణి మండల పరిధిలోని బోటి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య తులసి రామ్ బ్రెయిన్ స్ట్రోక్ తో బుధవారం మరణించినారు, గాదెపాడు గ్రామని చెందిన సీనియర్ నాయకులు దాచేపల్లి కృష్ణారెడ్డి గుండెపోటుతో మరణించినారు. ఈ విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ వెంటనే వారి గ్రామాలకు వచ్చి వారి మృతదేహాలను సందర్శించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తులసి రామ్ సర్పంచ్గా ఏకగ్రీవంగా ఎన్నికగాటం ఎంతో గొప్ప విషయం, గ్రామ ప్రజలకు ఆయనపై ఉన్న నమ్మకమే అందుకు నిదర్శనం, ఎన్నికైన తెల్లారే అనారోగ్యానికి గురై ఈరోజు చనిపోవడం ఎంతో బాధకరమైన విషయమని ఆయన అన్నారు. ఆయన లేని లోటు గ్రామం పంచాయతీ ప్రజలంతా జీర్ణించుకోలేకపోతున్నారు, ఆయన సేవలను మనము వినియోగించుకోలేకపోయాము అని అన్నారు. అదేవిధంగా గాదపాడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దాచేపల్లి కృష్ణారెడ్డి గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరం వారు ముక్కుసూటి మనసత్వం గల వ్యక్తి ఏదైనా మన స్ఫూర్తిగా ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడే వ్యక్తిత్వం గల దాచేపల్లి కృష్ణారెడ్డి మరణించి మనకు దూరమైన ఆయన ఆశ సాధన కొరకు మనందరం కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈరోజు మృతి చెందిన సర్పంచ్ భూక్యా తులసి రామ్, దాచేపల్లి కృష్ణారెడ్డి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, వారి సేవలను ఎప్పటికీ మనము మర్చిపోలేము, వారి ఆశయా సాధన కొరకు మనందరం కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు పగడాల మంజుల, పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైరా పుర పోరులో సిపిఐ పోటీకి సిద్ధం - యర్రా బాబు




**ఖమ్మం వైరా: జనవరి 21 ప్రజా జ్యోతి** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వైరా పురపాలక వార్డులలో సిపిఐ పోటీ చేస్తుందని వైరా నియోజకవర్గ ఇన్చార్జి యార్రబాబు అన్నారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మాచర్ల నాగభూషణం అధ్యక్షతన జరిగిన మున్సిపాలిటీ కార్యవర్గ కౌన్సిల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పురపాలక ఎన్నికల్లో కలిసివచ్చే రాజకీయ పార్టీలతో కలిసి ఎన్నికలలో పోటీ చేసి సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బలమున్న వార్డులలో ఎన్నికల పొత్తులు పెట్టువాలని, కుదరని పక్షంలో ఒంటరిగానైనా పోటీ చేయటానికి సిద్ధంగా ఉండాలని సమావేశంలో పాల్గొన్న పలువురు కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. వార్డు సమావేశాలు నిర్వహించుకొని స్థానిక రిజర్వేషన్ల ప్రకారం పోటీకి అభ్యర్థులను సిద్ధం చేసి,ఎన్నికలకు సమాయత్తం కావాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు మాట్లాడుతూ వైరా పట్టణంలో మున్సిపాలిటీ కార్మికులు ఆటో కార్మికులు ఇతర పేద వర్గాల కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరిగిందని భవిష్యత్తులో కూడా కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. మున్సిపాలిటీలో సిపిఐ తరఫున పోటీ చేసే అభ్యర్థులను ప్రజలు ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వైరా పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు సహాయ కార్యదర్శి మూట కొండ దుద్దుపూడి వార్డు కార్యదర్శి అమర్లపూడి అనిల్, ఏఐటియుసి కార్యదర్శి గారపాటి అశోక్, రైతు సంఘం కార్యదర్శి కొండ రామకృష్ణ,పల్లిపాడు వార్డు కార్యదర్శి పరిటాల వీరయ్య, అమర్లపూడి అఖిల్, గుజర్లపూడి రామయ్య, తంబళ్ల భాస్కర్ తెల్లబోయిన వెంకటేశ్వర్లు, ఎస్ కె, షరీఫ్, గురుమూర్తి, మోరు శ్రీనివాసరావు, రాయి రవి, చింతపల్లి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు

# సికింద్రాబాద్ --మణుగూరు రైలు కారేపల్లిలో హాల్టింగ్.



**కారేపల్లి, జనవరి 21, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి నుండి నడిచే సికింద్రాబాద్ – మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ (12745) రైలుకు బుధవారం నుండి కారేపల్లి రైల్వే స్టేషన్ లో నిలుపుదలను పునరుద్ధరిస్తూ రైల్వే అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మణుగూరు నుండి సికింద్రాబాద్ కు వెళ్లేటప్పుడు ఈ రైలుకు కారేపల్లి రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఉండగా తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుండి మణుగూరు వచ్చేటప్పుడు కారేపల్లి స్టేషన్ లో హాల్టింగ్ లేదు.ఈ సమస్యతో పాటు కరోనా సమయంలో రద్దు అయిన మిగతా రైళ్ళను పునరుద్ధరించాలని, భద్రాచలం రోడ్డు తిరుపతి మధ్య కొత్త రైలును నడపాలని కోరుతూ సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి, ఇటీవల కారేపల్లి పర్యటనకు వచ్చిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయకు సమక్షంలో ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై స్పందించిన ఎంపీ ఈ సమస్యను రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్ మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ ను బుధవారం నుంచి కారేపల్లి స్టేషన్లో హాల్టింగ్ కల్పిస్తూ రైల్వే అధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎంపీ రఘురాం రెడ్డి కి సామాజిక కార్యకర్త సురేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# మండల స్థాయి టాలెంట్ టెస్టులో జడ్పీ హెచ్ఎస్ మర్లపాడు విద్యార్థుల ప్రతిభ



**మధిర ప్రజా జ్యోతి** స్థానిక తేలవసంతయ్య మెమోరియల్ హైస్కూల్ వేదికగా నిర్వహించిన మండల స్థాయి సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ లో మర్లపాడు జడ్పి హెచ్ఎస్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు ద్వితీయ బహుమతి వడ్డెరపు. ఉమాదేవి తృతీయ బహుమతి నరెడ్ల లక్ష్మీ తిరుపరెడ్డి సాధించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి భీమరాజు మాట్లాడుతూ, సాంఘిక శాస్త్రం, అధ్యయనం ద్వారా ఉత్తమ పౌరులుగా రూపొంది, జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు. తీసుకురావాలని కోరారు ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలోని ఆయన సాంఘిక శాస్త్ర సహాయకులు కే రమాదేవి గారినివిద్యార్థులను ప్రతిభావంతులుగా తయారు చేసినందుకుగాను అభినందించారు. ఈ కార్యక్రమంలో టి.చంద్రశేఖర రావు ఉపాధ్యాయులు ఈ వీరయ్య, సుదర్శనం వెంకటేశ్వర స్వామి, యరమల కోటారెడ్డి, లకావత్ బంగారు. రాయల రవి. రామావత్ సోనీ ల్యాబ్ అసిస్టెంట్ ఎన్ ఏ రామకృష్ణ ఎస్.కె నాగూర్ సాహెబ్ పాల్గొన్నారు

# ఆరోగ్య శిబిరం విజయవంతం వేంసూరు మెడికల్ ఆఫీసర్

**వేంసూర్ జనవరి 21 ప్రజాజ్యోతి** వై ఆర్ జి కేర్ సంస్థ, లింక్ వర్కర్స్ స్కీం మరియు తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో వేంసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహకారంతో గ్రామం నందు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది, క్యాంప్ నందు య చ్ ఐ వి పరీక్షలతో పాటు , బీపీ, షుగర్ ,హిమోగ్లోబిన్ పరీక్షించి మందులను అందచేశారు, డా. ప్రియాంక మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు డిఆర్పి శివ మాట్లాడుతూ సమాజంలో ప్రస్తుతం , ఆరోగ్య విషయాలు , సుఖవ్యాధుల పట్ల అవగాహన కలిగివుండాలని, ట్రక్కర్లు మరియు వలస కూలీలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి య చ్ ఐ వి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో వై ఆర్ జి కేర్ సూపర్వైజర్ కావేరి మరియు లింక్ వర్కర్స్ రవి, ముత్తయ్య, స్వప్న కవిత పాల్గొన్నారు.



# చీఫ్ మినిస్టర్ కప్ ఆటల పోటీలు ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలో మీనవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చీఫ్ మినిస్టర్ కప్ ఆట పోటీలను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు ప్రారంభించారు. మీనవోలు క్లస్టర్ పరిధిలో జరిగే ఈ ఆటల పోటీలకు హాజరైన వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులకు గ్రామ స్థాయి క్రీడల నుండి జాతీయ స్థాయి క్రీడలకు వెళ్ళాలని, అంతేకాకుండా క్రీడలు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండటానికి సహాయ పడతాయని డా.కోట రాంబాబు సూచించి వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మురళీమోహన్ రావు, ఏఎంసి డైరెక్టర్ వేమిరెడ్డి అనురాధ, పిడి సత్యనారాయణ రెడ్డి గ్రామ సెక్రెటరీలు శివుడు, హరి వార్డ్ నెంబర్ యన్నం విజయలక్ష్మి , సొసైటీ మాజీ చైర్మన్ కుడుముల మధుసూదన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ మారపోగు జమలయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఇన్చార్జ్ ముక్కెర సంజీవరెడ్డి, ఎస్ఎంసి మాజీ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, యన్నం శ్రీనివాసరెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

# బ్రోచర్ను విడుదల చేసిన ఎమ్మెల్యే రామదాసు నాయక్.



**కారేపల్లి, జనవరి21, ప్రజా జ్యోతి:** గ్రామాలలో ప్రజలకు అను నిత్యం అందుబాటులో ఉండి వైద్యం చేసే ఆర్ఎంపి,పిఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ గ్రామీణ వైద్యులకు సూచించారు.బుధవారం సింగరేణి మండల పరిధిలోని క్రాస్ రోడ్ లో ఈ నెల 25న ఖమ్మం పట్టణంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 24వ మహాసభకు సంబంధించి బ్రోచర్ను వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాత్రి పగలు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులు పరిమితికి లోబడి మాత్రమే వైద్యం అందించాలన్నారు.పేద కుటుంబాలకు సాధ్యమైనంత తక్కువ ధరలో వైద్యం అందించాలన్నారు. ఈనెల 25న ఖమ్మంలో జరిగే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభ విజయవంతం కావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట నాయకురాలు పగడాల మంజుల,నాయకులు బానోతు రామ్మూర్తి,సూరపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మేదరి రాజా, షేక్ షఫీ, తాజుద్దీన్, ఆదెర్ల రాములు, సూరపురెడ్డి కమలాకర్ రెడ్డి, గుగులోతు బిక్షం, సర్పంచులు మేదరి వీర ప్రతాప్,ఈసాల వెంకటేశ్వర్లు, భూక్య బాలు,దండు ప్రవీణ్ కారేపల్లి ఎస్సై బైరు గోపి తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మణులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి.

- ♦ మున్సిపాలిటీ ఎన్నికలలో అన్ని పార్టీలు సీట్లు కేటాయించాలి.
- ♦ కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారీ.





**నేలకొండపల్లి, జనవరి 21 ప్రజా జ్యోతి:** బ్రహ్మణులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి సూచించారు. బుధవారం మండల కేంద్రంలో అఖిల భారత బ్రహ్మణ ఫ్రంట్ ఆధ్వర్యంలో రాష్ట్ర నూతన కమిటి రాష్ట్ర అధ్యక్షుడుగా ఇంగువ రామకృష్ణ తో పాటు కమిటి ప్రమాణాస్వీకారం చేశారు. ముఖ్యఅతిధిగా హజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బ్రహ్మణులను అన్ని రాజకీయ పార్టీలు గుర్తింపు ఇవ్వాలంటే అంతా సంఘటితంగా ముందుకు సాగాలని సూచించారు. త్వరలో జరగనున్న కార్పోరేషన్, మున్సిపాలిటీ ఎన్నికలలో అధిక స్థానలు కేటాయించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పధకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పధకాలను బ్రహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు కూడ రేషన్ కార్డులు కూడ తీసుకోకపోవటం బాధకరమని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ రేషన్ కార్డు పొందాలని సూచించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల తీసుకోవాలని అన్నారు. 50 లక్షల మంది కి ఉచితంగా ప్రభుత్వం కరెంట్ అందిస్తున్నట్లు తెలిపారు. 70 లక్షల మంది కి కొత్తగా రేషన్ కార్డులు అందించారని అన్నారు. దీని ద్వారా సన్న బియ్యం తో పాటు, వైద్య సేవలు పొందవచ్చునని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సంఘం బలోపేతం కు కృషి చేయాలని అన్నారు వృత్తి ధర్మంతో పాటు సమాజంలో ప్రభుత్వం అందించే పధకాల లబ్ధి పొందాలని సూచించారు. రాజకీయ పార్టీలు గుర్తించాలంటే ముందుగా బ్రహ్మణులు ఏకతాటి పై రావాలని.. అందుకు వారిలో చైతన్యం తీసుకరావాల్సిన బాధ్యత కమిటి ప్రతినిధుల పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుమ్మల యుగంధర్, సంఘం ప్రతినిధులు సాయినాధ్, కె.నరసింహారావు, ఉమాప్రసాద్, నిశాంత్ శర్మ, లావణ్య, లింగమూర్తి, నరసింహామూర్తి, సర్పంచ్ వెంకటలక్ష్మి , వివిధ పార్టీల ప్రతినిధులు మానుకొండ దుర్గారావు, వడ్డె జగన్, కడియాల నరేష్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో టిబిజెఏ కమిటీ సమావేశం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** టిడబ్ల్యూజేఎఫ్ అనుసంధానంతో తెలంగాణ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టిబిజెఏ) ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం జిల్లా పట్టణ కేంద్రంలో నిర్వహించారు.ఈ సమావేశంలో టిబిజెఏ ఖమ్మం జిల్లా నూతన కమిటీని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, పట్టణ అధ్యక్షులు ఎలుగోటి వెంకట్ లు కలిసి, జిల్లా కోశాధికారిగా కే.శ్రీధర్, పట్టణ ఉపాధ్యక్షులుగా ఎన్. రాకేష్, షేక్ సోందుమియా,సహాయ కార్యదర్శిగా సి.హెచ్. రాంబాబులను ఏకగ్రీవంగా నియమించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి ఆర్వపల్లి నగేష్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా వీడియో జర్నలిస్టుల జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ,సహాయ కార్యదర్శి కుంభం రవికుమార్,టీబీజేఏ నగర అధ్యక్షులు వెంకట్, షేక్ మీరా,అలీమ్, రామచందర్, షేక్ అలీ పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం నాణ్యత లో రాజీపడోద్దు

- ♦ చదువు తో పాటు క్రీడలు చాలా అవసరం





**నేలకొండపల్లి,జనవరి 21 ప్రజా జ్యోతి:** విద్యార్థులకు ప్రభుత్వం అందించే మధ్యాహ్నం భోజనం నాణ్యత లో రాజీ పడొద్దని మంగాపురతండా సర్పంచ్ ధీరావత్ ఆశోక్రాణి సూచించారు. స్థానిక పాఠశాలను బుధవారం సందర్శించారు.విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు, అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు. పోటీలను ప్రారంభించి.... విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడి.. విద్యార్థులను ప్రోత్సాహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని సూచించారు. మధ్యాహ్నం భోజనం ను ఇంటి దగ్గర తిన్నంత ఫీలింగ్ ఉండేలా అందించాలని అన్నారు. నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితులలో రాజీ పడొద్దని సూచించారు. అదే విధంగా విద్యార్థులకు చదువు తో పాటు క్రీడలు చాలా అవసరం అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సోసైటీ మాజీ చైర్మన్ డి.బాలాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ మండల సోషల్ టాలెంట్ టెస్ట్ లో ఎడవెల్లి విద్యార్థిని ప్రతిభ



**ముదిగొండ జనవరి 21(ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్ (సోషల్ టాలెంట్ టెస్ట్) లో ఎడవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కుమారి డి. యశ్వంతి అద్భుత ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది.సామాజిక శాస్త్రంపై విద్యార్థులకు అవగాహన పెంచేందుకు నిర్వహించిన ఈ పోటీలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. తీవ్రమైన పోటీ నెలకొన్నప్పటికీ, యశ్వంతి అత్యధిక మార్కులతో మొదటి స్థానంలో నిలిచి తన పాఠశాలకు, గ్రామానికి గర్వ కారణంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం యశ్వంతిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థినిలోని పట్టుదల, సామాజిక అంశాలపై ఆమెకు ఉన్న అవగాహనే ఈ విజయానికి కారణమని వారు కొనియాడారు. భవిష్యత్తులో యశ్వంతి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.మండల స్థాయిలో మొదటి స్థానం సాధించిన యశ్వంతిని గ్రామస్తులు మరియు తల్లిదండ్రులు అభినందనలతో ముంచెత్తారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేటుకు దీటుగా రాణించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజా జ్యోతి అన్ని వర్గాలకు చేరువవ్వాలి

- అందరిలో ప్రజాజ్యోతి
- నిజా నిజాలు నిగ్గు తేల్చడంలో అక్షరం ఆయుధంగా మారాలి
- ప్రజా ధారణ పొందిన పత్రిక ప్రజాజ్యోతి
- అధికారులకు ప్రజలకు మధ్య వారధి ప్రజా జ్యోతి
- ప్రజాజ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించిన కూసుమంచి మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**పాలేరు ఆర్.సి జనవరి 21 ప్రజా జ్యోతి** సమాజంలో వాస్తవికతమైన అంశాలపై నిజ నిజాలను నెగ్గు తేల్చడంలో అక్షరం ఆయుధంగా మారాలని అలాగే రోజురోజుకు ప్రజా జ్యోతి పత్రిక ప్రజాధరణ పొందుతుందని కూసుమంచి మంత్రి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలో బుధవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రజా జ్యోతి కేలండర్ క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు. ఉపేందర్ నాయకులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రక్షాళన నిలిచే పత్రికగా నికార్సైన జర్నలిజానికి ప్రజా జ్యోతి దినపత్రిక నాంది పలుకుతుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం కోసం వారి ప్రశ్నల గొంతుకై జర్నలిజం ప్రశ్నించాలని వారు అన్నారు. ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా పత్రికలు పనిచేయాలని వారు సూచించారు. ప్రజలలో ప్రజా సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని వారు కోరారు. జర్నలిస్టులు కలం తోనే పరిష్కారం మార్గాన్ని నిర్వర్తిస్తారని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను ఎప్పటికప్పుడు తమ కలంతో పత్రిక రూపంలో అధికారులకు తెలియపరుస్తూ ప్రజలకు అధికారులకు వారధిగా పనిచేస్తూ తన వృత్తికి సమన్యాయం చేస్తున్న పాలేరు నియోజకవర్గ ఆర్.సి రిపోర్టర్ కొండ శ్రీనివాసరావు కు అభినందనలు తెలియజేశారు. ప్రజా జ్యోతి దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.

## ఆటల పోటీలను ప్రారంభించిన సర్పంచ్ బోయిన వేణు.



**నెలకొండపల్లి, జనవరి 21 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని రాయిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందుగ్రామ సర్పంచ్ బోయిన వేణు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ .. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు ఎదగాలని సూచించారు. ఆటల పోటీలను ప్రారంభించారు.. కార్యక్రమంలో ఎంఈఓ చలపతి హెచ్ఎం బి వెంకటేశ్వరావు, నాగార్జున సత్యనారాయణ, గ్రామ సెక్రెటరీ ఉప సర్పంచ్ ప్రేమ కుమార్ స్కూల్ పిటి తదితరులు పాల్గొన్నారు

## విశ్రాంత ఉద్యోగుల కంటి పరీక్షలు



**సత్తుపల్లి జనవరి21(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి పట్టణ పరిధిలోగల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యాలయంలో శరత్ ఐ మాక్స్ విజన్ ఖమ్మం ఆసుపత్రి వైద్య సిబ్బంది దేవేందర్, శ్రీకాంత్ లు ఇరవై మందికి కంటి పరీక్షలు నిర్వహించి, నలుగురికి శస్త్రచికిత్స అవసరమని గుర్తించినట్లు తెలిపారు. హెల్త్ కార్డుగల ఉద్యోగులు, పెన్షనర్లతో పాటు తెల్ల రేషన్ కార్డు గల వారికి ఉచిత శస్త్రచికిత్స నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, ప్రకాశరావు, గౌరవ అధ్యక్షులు, గౌరవ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిశెట్టి సుబ్బారావు, అడ్డంకి వెంకటరత్నం, ఇతర నాయకులు బూరుగు దాసు, సుందరయ్య, యోగానంద్, కమల కుమారి, మధుసూదన రాజు ఆదాము, యోహాను, సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు.

## 1 హెచ్.పి. బోరు మోటర్ ఆలయానికి విరాళంగా సర్పంచ్,ఉప సర్పంచ్



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా రఘునాదపాలెం మండలం హరియాతండా గ్రామపంచాయితీలో జెత్యతండా గ్రామములో నిర్మాణం లో ఉన్న శ్రీ అభయ అంజనేయ స్వామి ఆలయంల నీటి సరఫరా వంటి అవసరాలకు త్రాగునీరు సదుపాయం లేక ఇబ్బంది పడుతున్న భక్తులకు ఇబ్బంది కలిగే విధంగా లేకుండా ఆలయానికి గ్రామపంచాయితీ సర్పంచ్ బానోతు స్వాతి రమేష్, ఉపసర్పంచ్ బానోతు శ్రీను విరాళంగా 35వేల రూపాయలు 1 హెచ్. పి. మోటరు ఇప్పించి, మోటరు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్. ఉపసర్పంచ్ మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధికోసం నిరంతరం కృషి చేస్తామని గ్రామ అభివృద్దె మా ధ్యేయంగా పనిచేస్తామని, యల్ల వేళలా గ్రామస్తులకు అందుబాటులో ఉంటామని గ్రామప్రజలకు భరోసా ఇచ్చారు. బోరు మోటర్ ఇప్పించడం పట్ల చేసిన మంచిపనికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బానోతు నాగులు గాంధీ, శ్రీను, సురేష్ మంగీలాల్, రమేష్ గ్రామప్రజలు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ సేవలను అభినందించిన ఎం.వి.ఐ జొన్నలగడ్డ

- లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం అప్పడే చేసిన జొన్నలగడ్డ శ్రీనివాసరావు



**సత్తుపల్లి జనవరి21(ప్రజాజ్యోతి)** లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా అల్పాహారం అందజేస్తున్న లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పట్టణంలో ని అల్పాహారం పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 7:30 నిమిషాలకు నిరుపేదల ఆకలి తీర్చటం ఎంతో భాగ్యం అని, 800 రోజుల నుంచి రోజుకి 150 మందికి అల్పాహారం అందించటం మామూలు విషయం కాదని, భవిష్యత్తులో ఇంకా మరిన్ని సేవలు చేసి ఇంకా మంచి పేరు తెచ్చుకోవాలని వారిని కొనియాడారు. మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం విజయవంతం అవుతుంది కాబట్టి సంతోషం వ్యక్తం చేశారు. ఈలాంటి కార్యక్రమానికి దాతగా సేవ చేయటం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ బాధ్యులు ఉన్నారు.

## మండల క్లస్టర్ సీఎం కప్ కార్యక్రమం ను ప్రారంభం

**రఘునాథపాలెం : ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం కప్ కార్యక్రమం మంచుకొండ క్లస్టర్ కార్యక్రమం మంచుకొండ ప్రభుత్వ పాఠశాల లో ప్రారంభం అయ్యాయి ఈ కార్యక్రమం లో మంచుకొండ సర్పంచ్ శంకర్ నాయక్, పువ్వాడ నగర్ సర్పంచ్ షేక్ సిద్దిక్ ఇరు గ్రామాల కార్యదర్శులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ షేక్ సిద్దిక్ మాట్లాడుతూ క్రీడలు ఆడడం వల్లను ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవచ్చని, క్రీడలతో పాటు చదువు ను మంచి చదవాలని తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొంటున్నారు ప్రతి వక్కరికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పువ్వాడ నగర్ గ్రామం నుండి ఈ కార్యక్రమం లో పాల్గొననున్న టీం ను సర్పంచ్ షేక్ సిద్దిక్ అభినందనలు తెలిపి గ్రామానికి క్రీడా రంగం లో మంచి పేరు తీసుకుని రావాలని తెలిపారు..

## భక్తుల ఇంటికే సమ్మక్క సారలమ్మ ప్రసాదం

- రూ.299 రూపాయలకే ప్రసాదం పంపిణీ
- డి ఎం లక్ష్మీనారాయణ



**సత్తుపల్లి జనవరి21(ప్రజా జ్యోతి)** కేవలం 299 రూపాయలకే భక్తుల ఇంటి వద్దకు సమ్మక్క సారలమ్మ ప్రసాదం (బంగారం) సత్తుపల్లి డిపో టి జి ఎస్ ఆర్ టి సి లాజిస్టిక్స్ ద్వారా అందించనున్నట్లు డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం డిపో మేనేజర్ కార్యాలయంలో మేడారం సమ్మక్క సారలమ్మ ప్రసాద పంపిణీ బ్రోచర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేడారం వెళ్లలేని భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టిసి భక్తుల ఇంటి వద్దకే నేరుగా కేవలం రూ..299 రూపాయలతో సమ్మక్క సారలమ్మ ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నట్లు ఆయన వివరించారు. దేవాదాయ శాఖ సహకారంతో ,అమ్మవార్ల ప్రసాదంతో పాటు దేవతల ఫోటో, పసుపు కుంకుమలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. మేడారం బంగారాన్ని ఆన్లైన్లో ద్వారా కూడా బుకింగ్ చేసుకోవచ్చు అని అన్నారు. వెబ్సైట్ టి.జి .ఎస్.ఆర్.టి.సి లాజిస్టిక్స్. కో.ఇన్ ద్వారా బుకింగ్ చేసుకునే సదుపాయాన్ని కల్పించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9154298585,9154298594 సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మీనారాయణ భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్కె మునీర్ పాషా, అకౌంటెంట్ హుస్సేన్, డిసి గురవయ్య, సీనియర్ అసిస్టెంట్ బాబురావు, వి. బి. వో ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.